30 నుంచి స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉమ్మడి జిల్లాకు చెందిన కానిస్టేబుల్ ఉద్యోగ నియామకానికి సంబంధించి పిఇటి, పిఎంటి స్క్రీనింగ్ పరీక్షలు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి)లో ఈ నెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు ఉంటాయని ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులకు హాజరవాల్సిన తేదీ, సమయంకు సంబంధించిన హాల్ టికెట్‌లను ఆన్‌లైన్‌లో ఉంచామని పేర్కొన్నారు. కేటాయించిన తేదీ, సమయానికి అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు అటెస్ట్ చేసినవి తీసుకురావాలని పేర్కొన్నారు. రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జారీచేయబడ్డ కుల ధ్రువీకరణ పత్రం, క్రీమీ లేయర్ ధ్రువీకరణ పత్రం అభ్యర్థులు తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. 4వ తరగతి నుంచి 10వ తేదీ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. ఒకవేళ అభ్యర్థులు ప్రయివేట్‌గా చదివి ఉంటే నోటిఫికేషన్ తర్వాత జారీ చేయబడ్డ రెసిడెన్సీ సర్టిఫికెట్‌ను తీసుకురావాలని తెలిపారు.

గాలివీడు ఎంపిడిఒపై వైసిపి నేత దాడి

- పోలీసుల అదుపులో సుదర్శన్‌రెడ్డి
- అనుచరుల కోసం గాలింపు చర్యలు

ప్రజాశక్తి-గాలివీడు

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై వైసిపి లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు దాడి చేశారు. గాలివీడు ఎంపిపి పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్‌రెడ్డి 20 మంది అనుచరులతో కలసి శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఎంపిపి ఛాంబర్ తాళం ఇవ్వాలని అడిగాడు. ఎంపిపికి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపిడిఒ స్పష్టం చేశారు. మాకే ఎదురు చెబుతావా అంటూ జవహర్‌బాబుపై సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారు. కుర్చీలో నుంచి కిందపడిపోయినా ఆగకుండా కళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దారు. అసభ్య పదజాతంతో తిడుతూ రెచ్చిపోయారు. తీవ్రంగా గాయపడిన ఎంపిడిఒ జవహర్‌బాబును పోలీసులు 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సిఐ కొండారెడ్డి గాలివీడు ఎస్ఐ రామకష్ణ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని సుదర్శన్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని ఎస్‌పి కార్యాలయానికి తరలించారు. దాడిలో పాల్గొన్న అతని అనుచరుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎంపిడిఒపై దాడి విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకుని దాడిని ఖండిస్తూ నినాదాలు చేశారు. ఎంపిడిఒ జవహర్‌బాబు లిఖితపూర్వంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైసిపి నేతల నుంచి ప్రాణహాని : ఎంపిడిఒ

తనపై దాడి జరిగిన తీరును ఎంపిడిఒ జవహర్‌బాబు మీడియాకు వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. గది తాళాలు ఇవ్వనందుకు వైసిపి నాయకుడు సుదర్శన్‌రెడ్డి, ఆయన 20 మంది అనుచరులు నన్ను విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు. అడ్డొచ్చిన నా మేనల్లుడిని కూడా కొట్టారన్నారు. దాడి తర్వాత అరగంట పాటు కార్యాలయంలోనే ఉన్నారని చెప్పారు. రాత్రిలోగా నన్ను చంపేస్తామని సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారని వాపోయారు. అతను చాలా సందర్భాల్లో అనుచరులతో వచ్చి ఎంపిపి గదిలో మద్యం సేవించేవారనీ, ఉదయం గది తాళాలు ఇవ్వలేదని మూకుమ్మడిగా దాడి చేశారని పేర్కొన్నారు.. వైసిపి నేతల నుంచి నాకు ప్రాణహాని ఉందనీ, ప్రభుత్వం నాకు రక్షణ కల్పించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి : సిపిఎం

రాయచోటి టౌన్ : గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడి చేసిన వారిపై

ఎంపిడిఒపై దాడిచేసిన సుదర్శన్‌రెడ్డిని తీసుకెళుతున్న పోలీసులు

మీడియాతో మాట్లాడుతున్న దాడికిగురైన ఎంపిడిఒ జవహర్‌బాబు

కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జవహర్ బాబు విధినిర్వహణలో ఉండగా ఆఫీస్ తాళాలు వేయడమే కారణమని దాడి చేసి గాయపరచడం అత్యంత పాశవిక చర్య అన్నారు. అధికారుల పనులు నచ్చకపోయినా, ఇబ్బందులు ఉన్నా పైఅధికారులకు ఫిర్యాదు చేయవచ్చని, దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులపై దాడులు మరింత పెరిగాయని వైసిపికి కూటమి ప్రభుత్వాలకు పెద్ద తేడా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

దళిత అధికారిపై దాడి చేయడం హేయమైన చర్య

రామాపురం: గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై వైసిపి నాయకులు దాడి చేయడం చాలా హేయమైన చర్య అని అన్నమయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ అన్నారు. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న నేటికీ ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన చెందారు. దళిత ఉద్యోగులపై దాడులు చేయడం తగదన్నారు. చాలా బాధాకరమని తెలిపారు. ఈ దాడిని నిరసనగా కలెక్టర్ కార్యాలయం వద్ద అన్ని మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు నిరసనలు తెలపాలని కోరారు.

అధికారిపై దాడి గర్హనీయం

కడప అర్బన్ : విధులు నిర్వహిస్తున్న జవహర్‌బాబుపై వైసిపి నాయకుడు సుదర్శన్‌రెడ్డి, అనుచరులు భౌతిక దాడులకు పాల్పడడం దారుణమని ఎపి పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో దాడిని ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : మంత్రి

రాయచోటి : విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపిడిఒపై వైసిపి నాయకులు దాడి చేయడం మంచిది కాదని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజలు, ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం వల్ల అధికారం, ప్రజలు వైసిపికి మంచి గుణపాఠం చెప్పారన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, తన పార్టీకి జరిగిన ఘోర పరాజయాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులపై దాడులను పూర్తిగా మానుకోవాలన్నారు. ఎంపిడిఒపై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఎస్‌పికి సూచించారు.

విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

- ఎంపీ 'మేడా', ఎమ్మెల్యే 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ ఛార్జీల పిడుగు వేసిందని, వెంటనే ఉపసంహరించుకోవాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా నుంచి విద్యుత్ డివిజనల్ అధికారి కార్యాలయం వరకు కలిసి ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఇఇ ఎస్.రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, అవసరమైతే గతంలో పెంచినది కూడా తగ్గిస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చి మాట తప్పాడన్నారు. వినియోగదారులే విద్యుత్తు అమ్మేలా చేస్తానని విద్యుత్ వినియోదారులపై మోపిన రూ.15,485 కోట్ల విద్యుత్ చార్జీలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉధృతమైన పోరాటాలు, ఉద్యమాలు చేపడతామని, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని కుట్రలు పన్నినా వెనక్కి తగ్గేదే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకర్గ నాయకులు అకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనువాసులురెడ్డి పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నుంచి ఎపిఎస్‌పిడిసిఎల్ విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఎడి భాస్కర్ రావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్‌రెడ్డి, గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ తల్లం భరత్ కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, ఉప సర్పంచ్ శివసాయి పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బిసి కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జ్యోతిచౌక్ మీదుగా దిగు బస్టాండ్ వరకు నిరసన యాత్ర నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ ఎడి, ఎఇలకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, ఎంపిపి మహమ్మద్, వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, కంచి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ప్రదీప్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రెడ్డి హరి, వైస్ ఎంపిపి ఖాదర్ వలి పాల్గొన్నారు. **పీలేరు:** మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్థానిక వియస్ఆర్

రాజంపేట : ఇఇకి వినతి పత్రం సమర్పిస్తున్న వైసిపి నాయకులు

కల్యాణ మండపం నుంచి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. విద్యుత్ శాఖ ఇఇ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, జడ్‌పిటిసి రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, వైసిపి మండల పార్టీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, షాకీర్ విక్టరీ వెంకటరమణారెడ్డి, హరిత వెంకటరమణ పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా రాయచోటిలో వైసిపి పోరుబాట నిరసన చేశారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వైసిపి కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. విద్యుత్ శాఖ ఎస్ఇ కార్యాలయం వద్ద వైసిపి ప్రజా ప్రతినిధులు, శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ డిఇకి వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్లు గడికోట జనార్ధన్ రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, యదుభూషన్‌రెడ్డి, జడ్‌పిటిసిలు మాసన వెంకట రమణ, వెంకటేశ్వరరెడ్డి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి ముహమ్మద్ ఖాన్,రియాజుర్ రెహమాన్, బిసి సెల్ విజయ భాస్కర్,అరవీడు రమేష్ రెడ్డి, సంబేపల్లె వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, రామాపురం వైస్ ఎంపిపి రవి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మిక నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు పారిశుధ్య కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బివి.రమణ, పివి.రమణ, జిల్లా ఉపాధ్యక్షులు వై.శంకరయ్యలతో కలిసి రాజంపేట రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డికి, మున్సిపల్ చైర్ పర్సన్ పోలా శ్రీనివాసరెడ్డికి, స్థానిక శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరావుకు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో నాలుగేళ్ల క్రితం కప్పాల శ్రీనివాసులు విధి నిర్వహణలో గుండె పోటుతో చనిపోగా ఆ కుటుంబంలో ఆయన భార్య కప్పాల మాతమ్మ కు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కౌన్సిల్లో చర్చ జరిపి తీర్మానం చేయాలని పట్టుబట్టారు. మృతి చెందిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడమే గాక రాజంపేట జనాభాకు అనుగుణంగా 75 మంది కార్మికులను పారిశుధ్య విభాగం, ఇంజినీరింగ్ సెక్షన్‌లో తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం వేతనాలు పెంచాలని 16 రోజుల సమ్మె చేయగా సమ్మె వేతనాలను రాజంపేట మున్సిపాలిటీ కాకుండా అన్ని మున్సిపాలిటీలలో అమలు చేశారని, ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. వర్షాకాలంలో విపరీతమైన వర్షాలు పడుతుండడం వల్ల నాణ్యమైన యూనిఫామ్, రైన్ కోట్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. చేశారు. 16 రోజుల సమ్మె కాలం వేతనాలను ఆప్కాస్ లో అవకాశం లేకపోతే జనరల్ ఫండ్ నుంచి అయినా ఇచ్చి కార్మికులను అందివ్వాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ల జిల్లా నాయకులు లక్ష్మీదేవి, మాతమ్మ , శివ శంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

వైసిపి దొంగ నాటకాలు ప్రజలు నమ్మరు : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేసిన వైసిపి నాయకులు ప్రస్తుతం ప్రజా పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దొంగ నాటకాలను ప్రజలు నమ్మరని రాజంపేట పార్లమెంటుఅధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత వైసిపిదేనని అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఎలా తగ్గించాలో చూస్తున్న ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఒక్కసారి కూడా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకపోగా, ప్రజల సమస్యలు పట్టించుకోని వైసిపి నాయకులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలవరంలో నిర్లక్ష్యం చేసి పరోక్ష విద్యుత్ లోటుకు ప్రత్యక్ష కారణమైన జగన్‌పై నిరసన వ్యక్తం చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, అత్తిరాల మాజీ చైర్మన్ శంకర్రాజు, తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వాణి పాల్గొన్నారు.

ఎవరిపైనా కేసులు నమోదు చేయొద్దు

- డిఎస్‌పికి కూటమి నాయకుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ఘటనలో ఎవరిపైనా కేసులు పెట్టొద్దని కూటమి నాయకులు శుక్రవారం డిఎస్‌పి కొండయ్యానాయుడుకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో రెండు రోజుల క్రితం జరిగిన ఓ వివాదంలో సంబంధం లేని వారి జోక్యం కారణంగా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు 50 మందిపై కేసులు పెట్టాలని వెల్లడించిన సంగతి విధితమే. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలోని కూటమి నాయకులు, డిఎస్‌పి కొండయ్య కలిసి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నితమైన అంశాల పట్ల కొద్దిగా ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని, ఆ విధంగా కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ ఘటనలో ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఎవరిపైనా కేసులు పెట్టకూడదని కోరారు. డిఎస్‌పిని కలిసిన వారిలో టిడిపి నాయకులు దొరస్వామి నాయుడు, బండి ఆనంద్, మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, జర్నలిస్ట్‌రాజు, శ్రీకాంత్ ఉన్నారు.

డిఎస్‌పిని కలిసిన కూటమి నాయకులు

సుదర్శన్‌రెడ్డిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-రాయచోటి : గాలివీడు ఎంపిడిఒ జవహర్ బాబుపై దాడి చేసిన వైసిపి నాయకుడు సుదర్శన్‌రెడ్డిపై రౌడీషీట్ ఓపెన్ చేసి హత్యా యత్నంతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచారల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహా య కార్యదర్శి టి.ఈశ్వర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పీరెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి రవిశంకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయ కులు రామాంజనేయులు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, సిపిఐ రాయచోటి కార్యదర్శి శ్రీనివాసులు, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి, పౌర హక్కుల నాయకుడు వంగిమల రమణ, వడ్డెర విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, జనార్ధన్ రాజు, ఉపాధ్యాయ సంఘాలు, ఎన్జీవో నాయకులు కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదర్శన్‌రెడ్డి తల్లి ఎంపిపి అయినప్పటికీ ఆయన ఎంపిడిఒ ఆఫీసులో పెత్తనం చెలాయిస్తూ తాను చెప్పినట్టు అధికారులు వినాలని వ్యవహరిస్తుంటారన్నారు. అతనిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కడప బేసిన్‌పై విస్తృత పరిశోధనలు జరగాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లా ఖనిజ సంపదలకు నిలయమని, జిల్లాలో విస్తృత పరి శోధనలు జరగాల్సి ఉందని వైవీయూ విసి ఆచార్య కృష్ణారెడ్డి అన్నారు. పెట్రోలియం జియాలజిస్టుల సంఘం (ఇండియా) వైవీయూ సంయుక్త ఆధ్వర్యంలో 'ఎక్స్ప్లోరింగ్ ద ప్రొటిరోజోయిక్స్ ఆఫ్ సౌత్ ఇండియా – క్లాస్టిక్ అండ్ కార్బొనేట్ రాక్స్ ఆఫ్ కడప బేసిన్' 5 రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో కడప అపారమైన ఖనిజ సంపద ఉందని, దానిపై లోతైన పరిశోధనలు జరగాలని ఆకాంక్షిం చారు. దేశంలోని అత్యున్నత పరిశోధన సంస్థల నుంచి సైంటిస్టులు రావడం జిల్లాను అధ్యయనం చేయడం మంచి పరిణామన్నారు. కడప బేసిన్ లో హైడ్రో కార్బన్ల అన్వేషణ జరగాల్సి ఉందన్నారు. కావేరి ఒఎన్‌జిసి కావేరి బేసిన్ జనరల్ మేనేజర్ డాక్టర్ పి.ఆర్ముగం మాట్లాడుతూ 30 మందితో కూడిన పరిశోధన బృందం సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్లు ఆచార్య వంగల సునీత, డాక్టర్ ఎస్.శ్రీనివాస గౌడ్ నేతృత్వంలో ఆయిల్ ఇండియా (ఢిల్లీ) కృష్ణ గోదావరి బేసిన్ (ఆంధ్రప్రదేశ్), అంకా లేశ్వర ఆయిల్ ఫీల్డ్ (గుజరాత్), అస్సాం ఆయిల్ ఫీల్డ్ (దిబ్బ్రేయ్) సంస్థల నుంచి 30 మంది పరిశోధకులు 5 రోజులపాటు జిల్లాలో పర్యటిస్తున్నారు.

రెవెన్యూ సదస్సులో అధికారుల నిలదీత

ప్రజాశక్తి-ఒంటిమిట్ట : స్థానిక శ్రీశక్తి భవనంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులను ప్రజలు నిలదీశారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు సదస్సులు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సులో ప్రసంగాలు కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సదస్సుకు హాజరై టిడిపి నియోజకవర్గ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం అధికారులకు సూచించారు. సమస్యలను పరిష్కరించేందుకు చొరవచూపాలన్నారు.మాధవరంలో దొంగ పట్టాలు సృష్టించి ఇండ్లను నిర్మించుకుంటున్నారని తహశీల్దార్ దృష్టికి టిడిపి నాయకులు తీసుకొచ్చారు. చాలా మంది రైతులు అధికారులు దృష్టికి తమ భూములను అక్రమంగా ఆన్‌లైన్‌లో గతంలో ఎక్కించుకున్నారని వాటిని సరిచేసి మాకు ఇవ్వవలసిందిగా కోరారు. రెవెన్యూ సదస్సులో ప్రజలు, రైతుల నుంచి వివిధ రకాల సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులతో పాటు టిడిపి నాయకులు వెంకట సుబ్బయ్య, రామచంద్రయ్య, కొత్తపల్లి బొబ్బిలిరాయుడు, రమణ, గంగిరెడ్డి, యానాదయ్య, పత్తి సుబ్బరాయుడు కొమర వెంకట నరసయ్య, పామూరు సుబ్రమణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య, రేవెల్ల బాల మునయ్య పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ నిర్వహించాలి

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్‌సిల జనాభా వారి వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా ఎస్‌సి సంక్షేమ, సాధికారక అధికారి ఎన్.జయప్రకాష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్‌సి కులగణన వివరాలను ఈ నుంచి గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నారని, 31వ తేది వరకు దీనిపై అభ్యంతరాలు స్వీకరిస్తారని చెప్పారు. జనవరి 6వ తేది వరకు అభ్యంతరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని, సమగ్ర వివరాల సేకరణ అనంతరం జనవరి 10న కులగణన తుది వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శింబడతాయని అన్నారు. ఈ మేరకు జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసినట్లు తెలిపారు. పేరు, ఆధార్ నెంబర్, పుట్టిన తేది వయస్సు ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి వ్యవసాయం, ఇతర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శి స్తారన్నారు. ఈ డేటా పై అభ్యంతరాలను విఆర్ఒ స్వీకరిస్తారని, వీటిని మూడు దశలలో తనిఖీ చేస్తారని చెప్పారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను విఆర్ఒ పరిశీలించి ఆర్ఐకి నివేదిస్తారని అన్నారు. వీటిని ఆర్ఐ పునః పరిశీలించి తహసీల్దార్‌కు రెకమండ్ చేస్తారన్నారు. తర్వాత తహసీల్దార్ విఆర్ఒ, ఆర్ఐల నివేదికలో వివరాలను పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాల్ని పోర్టల్‌లో పొందుపరుస్తారని అన్నారు. పొందు పరిచిన వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందించెందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను ర్యాండమ్‌గా తనిఖీ చేయిస్తారని చెప్పారు. ఈ సోషల్ ఆడిట్ ను కలెక్టర్, ఆర్‌డిఒలు పర్యవేక్షిస్తారని తెలిపారు.

8, 9న శతాధిక కవి సమ్మేళనం : 'మూల'

ప్రజాశక్తి-కడప అర్బన్ : నగరంలోని ఐఎంఎ హాల్‌లో ఫిబ్రవరి 8, 9వ తేదీల్లో వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం 2వ మహాసభల్లో 'రాయలసీమ, భాష, చరిత్ర, సంస్కృతి, సాహిత్యం' అనే అంశాలపై శతాధిక కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రాయలసీమ ఔన్నత్యాన్ని చాటి చెబుతూ 20 లైన్లలో కవిత కానీ, తేటగీతి, ఆటవెలది, కంద పద్యాల్లో నాలుగు పద్యాలు గాని, 2 లేక 3 వృత్తి పద్యాలుగాని రాసి జనవరి 15వ తేదీ లోపు 'వైయస్సార్ జిల్లా శతాధిక కవి సమ్మేళనం' అనే వాట్సాప్ గ్రూప్, 9704651414, 9703912727 వాట్సాప్ నంబర్లకు గాని మీ కవిత, పద్యాలు పంపా లని, వాటిలో న్యాయ నిరే?తల ద్వారా మూడు ఉత్తమ కవితల్ని ఎంపిక చేసి ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి రూ.1000 బహుమతులు అందజే స్తామని చెప్పారు. తర్వాత కవులు పంపిన ప్రతి కవితను మహాసభల్లో ఆ కవి ద్వారా ఆలాపన చేయించి పెద్దల సమక్షంలో శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో తగిన రీతిలో సత్కరిస్తామన్నారు. ఈసారి మహా సభల్లో విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేమన శతకం, సుమతీ శతకం, బ్రహ్మంగారి కాళికాంబ సప్తశతిలో పద్య పఠన పోటీలు పేర్కొన్నారు. జూనియర్ కళాశాల, డిగ్రీ విద్యార్థులకు కవితల పోటీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వీటిలో కూడా ప్రతి విభాగం లో ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.1000 బహుమతులను ఇస్తామని పేర్కొన్నారు. తర్వాత ఏడు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు.

కలామ్‌విజన్-2024 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌బాబు

నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-రాయచోటి

నేటి విద్యార్థుల రేపటి శాస్త్రవేత్తలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణం శ్రీ సందీప్ హైస్కూల్‌లో కలామ్స్ విజన్–2024 సైంటిఫికల్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి నిర్వాహకులు వినయ్‌కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని, రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసాద్‌బాబు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలు సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవి శాస్త్ర, సాంకేతికత వైపు మొగ్గు చూపాలని తెలిపారు. డాక్టర్ బయ్యారెడ్డితో కలిసి విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారం భించి విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరిజ్ఞాన్ని అడిగి తెలుసుకొని అభినందించారు. ఈసందర్భంగా స్కూల్ యాజమాన్యం, ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ లు ప్రసాద్ బాబుకి శాలువ కప్పి ఘనసన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రతిభ కళాశాల చైర్మన్ శివగంగిరెడ్డి, శ్రీనివాసరాజు, హరినాథరెడ్డి, వెంకట్రామారాజు, సందీప్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకట్రామిరెడ్డి, ప్రిన్సిపల్ జగన్ మోహన్‌రెడ్డి, నిర్వాహకులు టిడిపి నాయకులు మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రాయచోటి

నియోజకవర్గంలోని యువత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పలు రంగాలలో ఉపాధి అవకాశాలను అందించడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, నారా లోకేష్ సారథ్యంలో నిరుద్యోగ యువ తకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా యువత నైపుణ్యం పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు సరిపడే నైపుణ్యం పెంపొందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, రవాణా సదుపాయాలు, ఉద్యోగానికి కావాల్సిన శిక్షణ అందిస్తారున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాల కొరకు ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందిన్నారు. అభ్యర్థులకు మూడు నెలల పాటు శిక్షణ అందిస్తారు అన్నారు. నిరుద్యోగ యువత బయోడేటాను రాయచోటి పట్టణంలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యాలయంలో అందజేసి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వారి ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ హేమ సుందర్రావు, ఎస్ఐ నవీన్‌కుమార్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం పోలీసు సిబ్బందితో హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి అంటూ పట్టణ ప్రధాన రహదారిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించకుండా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించినట్లయితే ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించి వాహనాలలో ప్రయాణించాలని వారు తెలిపారు.

పాటూరు చెరువుకు జలహారతి ఇస్తున్న టిడిపి నాయకులు

కూటమి ప్రభుత్వంలో చెరువులకు జలకళ

ప్రజాశక్తి-నందలూరు

కూటమి ప్రభుత్వంలో చెరువులు జలకళను సంతరించుకున్నాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాటూరు చెరువు అలుగు పారడంతో నీటి సంఘం అధ్యక్షులు శంకర్‌రాజు ఆధ్వర్యంలో అలుగు వద్ద జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చెరువులకు జల కళ ఉట్టిపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లలో వైసిపి పాలన చెరువుల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. చెరువులు నిండడం ద్వారా రైతులకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తోట శ్రీనివాసులు, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ శంకర్, భువనబోయిన లక్ష్మీ నరసయ్య, సుబ్బారెడ్డి, బాబు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రామ శ్రీనివాస్

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలం పెద్దబలిజపల్లి గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు రాజంపేట పార్లమెంటు జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ పేర్కొన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా కాటమ రాజుగుడి (బిట్టకుప్ప) వద్దకు భక్తులు, రైతులు చుట్టుపక్కల గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఈ దారి నుండే వస్తారని అన్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులకు చర్యలు తీసుకోవాలని కోరడంతో ఎంపిడి నిధుల ద్వారా రాజమ్మ చొరవతో రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, నంద్యాల రామయ్య, శివశంకర, నంద్యాల సిద్దయ్య, నేతి రవీంద్ర, అన్నయ్య గారి రవీంద్ర, ఒడ్డెన్న మదన్ మోహన్, రెడ్డిచెన్న నాగేశ్వర పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని వికలాంగుల మండల అధ్యక్షులు మునెయ్య వెంకటరమణ ఆధ్వర్యంలో తహశీల్దార్ అరవింద్ కిషోర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దళితులు, గిరిజనులు, బిసిలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని గత పదేళ్లుగా అర్జీలు పెట్టుకుంటున్నప్పటికీ కూడా ఇవ్వలేదని, కారులు పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా స్పందించి పేదలైన ఎస్‌సిలకు ప్రభుత్వ భూములు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కటారి గోపాల్, సంఘం గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, సుబ్బ నరసమ్మ, కాలతి, నరసమ్మ పాల్గొన్నారు.

30న తంబళ్లపల్లి మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని సర్వసభ్య సమావేశం ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ హాల్లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసి, మండలకో-ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

ప్రాంగణ ఎంపికల్లో 17 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కలికిరి

కలికిరి జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు టిసిఎస్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. గత నెలలో నిర్వహించిన ఆన్‌లైన్ ప్రాంగణ నియామకాల్లో వీరు ఎంపికైనట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన 9 మంది విద్యార్థులు, ఇఇఇ విభాగాని చెందిన నలుగురు విద్యార్థులు, ఇసిఇ విభాగానికి చెందిన నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, త్యాగరాజన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ రమణారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్‌సింగ్

రాయచోటి :మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని వైసిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రెడ్డెప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎస్ఎన్ కాలనీలోని వైసిపి కార్యాలయంలో మన్మోహన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలను దేశం ఎన్నటికీ మర్చిపోదన్నారు. ఆర్థిక మంత్రిగా దేశాన్ని ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త అని కొనియాడారు. ప్రపంచీకరణతో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయని అన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. సహనశీలిగా, వివాదరహితుడిగా, నిత్యం చిరునవ్వుతో కనిపించేవారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మండల కన్వీనర్లు గడికోట జనార్ధన్‌రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** ఆర్థిక సంస్కరణలలో మేటి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. నిమ్మనపల్లి సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మాజీ ప్రధాని డాక్టర్ మనోహ్మన్ సింగ్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఆర్థికమంత్రిగా, ప్రధానిగా మన్మోహన్‌సింగ్ చేసిన సేవలను దేశం ఎన్నటికీ మరచి పోలేదని అన్నారు. ఆర్థిక మంత్రిగా దేశాన్ని ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త అని కితాబిచ్చారు. కార్యక్రమంలో మహేష్, శంకర, శ్రీనివాసులు, రెడ్డెప్ప, విద్యాసాగర్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** భారత రిజర్వ్ బాంక్ సేవలందించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన ఆర్థిక నిపుణులని, ఆయన మృతి దేశానికి తీరనిలోటని ఎంఇఒలు పేర్కొనారు. కస్తూరిబా గాంధి బాలిక పాఠశాలలో మన్మోహన్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహా గొప్ప వ్యక్తిగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని పిసిసి జనరల్ సెక్రటరీ షేక్ అల్లాబకాష్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ లోని పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అక్టోబర్ 1991 లో తొలిసారిగా రాజ్యసభలో మన్మోహన్ సింగ్ అడుగు పెట్టారని 1991 నుంచి 1996 వరకు పివి నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసి న ఆయన తర్వాత 2024 నుంచి 2014 వరకు 10 సంవత్సరాల పాటు భారత ప్రధానిగా సేవలు అందించి దేశ ప్రజల మన్ననలు పొందారు అన్నారు. మన్మోహన్ సింగ్ మరణం జాతీయ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇర్ఫాన్, ఇమ్రాన్, వెంకీ, అక్బర్ బాషా, నాగార్జున,బషీర్, సలీం, మహమ్మద్, సత్యం, సాజిద్, మహబూబ్ బాషా, ఖాదర్ భాష, జాఫర్ వల్లి, యుసూబ్ పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

రాజంపేట : ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వరదయ్య గారి పల్లె గ్రామపంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సుకు హాజరై అయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య మీది, పరిష్కారం మాది అంటూ భూములకు సంబంధించిన ప్రతి సమస్యను అర్జీ రూపంలో ప్రజలు అధికారులకు సమర్పించాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల వద్దకే పరిపాలన ఉంటుందని అన్నారు.ప్రశాంత వాతావరణంలో రైతులు వారి భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ పీర్ మున్నీ, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్యనాయుడు, ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, వరదయ్య గారి పల్లె మాజీ సర్పంచ్ కామినేని సతీష్ చౌదరి, ఎంపిటిసి పాలేటి నాగార్జున నాయుడు, అత్తిరాల మాజీ చైర్మన్ శంకర్రాజు పాల్గొన్నారు. **రామాపురం :** గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో చేపట్టిందని తహశీల్దార్ రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట లో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు ఉన్న పరిష్కరించుకోవడానికి ప్రజలు రెవిన్యూ సదస్సను వినియోగించుకోని తెలిపారు. భూమి కొలతలు తక్కువ ఉన్నా, ఆన్‌లైన్ సమస్యలు ఉన్న రీసర్వేలో భూమి తక్కువ చూపించిన 1బి అడంగల్ ఇతర సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, ఉప సర్పంచ్ మహబూబ్ బాషా, మైనార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** మండలంలోని కోట్లపల్లెలో రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దార్ హరికుమార్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రజలు, రైతుల నుంచి రెవెన్యూ, ఇతర సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. 2రెవెన్యూ రికార్డులలో సవరణ కొరకు, ఒకటి దారి సమస్య పరిష్కారానికి, 13 జాయింట్ ఎల్‌పిఎంలను విడగొట్టి ఐబి మంజూరు చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని రంగంపల్లె సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అరవింద కిషోర్ మాట్లాడుతూ గ్రామంలో సామాజిక సమస్యల పట్ల ప్రజలు స్పందించి విన్నపాలు అందజేయాలని కోరారు. వీటిలో భూ వివాదాలు, భూ సమస్యలు, ముటేషన్, భూముల సరిహద్దు సమస్యలపై పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. రంగం పల్లె రెవెన్యూ సదస్సులో మొత్తం 51 అర్జీలు అందాయని వాటిలో 26 రెవెన్యూ ,3 రేషన్ కార్డు, 11 పెన్షన్, సర్వే కోసం 2 , గృహ నిర్మాణం కోసం7 , దేవాదాయశాఖ 1 సంబం ధించిన అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సుశీల్ కుమార్, విఆర్‌ఒ ధనమ్మ, మల్లి కార్జున, మండల సర్వే శ్రీనివాసులు, సర్వేయర్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తంబళ్లపల్లి : ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహశీల్దార్

జమాయత్ భూములను కాపాడండి

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామ ముస్లింమైనార్టీలు

ప్రజాశక్తి-కలకడ

జమాయత్ భూములను కాపాడాలని కోరుతూ తహశీల్దార్ ఫణికుమార్‌కు కలకడ గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండల కేంద్రమైన కలకడ సమీపంలోని గుర్రంకొండ రోడ్డులో సర్వే నంబరు163,164లో సుమారు 40 సంవత్సరాల క్రితం మసీదుల అభివృద్ధి కోసం ఆర్థిక వనరుల సమకూర్చుకునేందుకు అందరూ కలిసి కష్టార్జితంతో ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు.అప్పట్లో ఉన్న జమాయత్ ఓల్ మై హింద్, అప్పటి కమిటీ సభ్యులు, భూమిని అమ్మినవారు మృతి చెందారని అన్నారు. వారి వారసులు ఆరుగురు ఐదు ఎకరాల భూమిని ఆక్రమించుకుని భూమి పూర్తిగా మాదే అంటూ మోసం చేస్తున్నారని తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. జమాయెత్ ఉల్మాహింద్ తరపున కలకడలో ఉన్న అన్ని మసీదుల పెద్దలు, గ్రామ పెద్దలు కలిసి గుర్రంకొండ రోడ్‌లో ఉన్న 5ఎకరాల భూమిని అన్యా క్రాంతం కాకుండా, ఇతరులకు విక్రయించకుండా, ఆ భూమిని మసీదుల అభివృద్ధి కొరకు కేటాయించాలని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. స్పందించిన తహశీల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ ఈ భూమి విషయం జాయింట్ కలెక్టర్ దృష్టిలో ఉందని అన్నారు. వారి ఆదేశాల మేరకు నూతన నివేదికలు పంపి గుర్రంకొండ రోడ్డులో ఉన్న 5 ఎకరాల భూమిని పరిశీలించి, సర్వే చేయించి అందులో ఉన్న అగ్రిమెంట్లను, విక్రయ పత్రాలను పరిశీలించి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలకడ మసీదుల పెద్దలు, ముతవల్లిలు, గ్రామ ప్రజలు, మసీదుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లిలో నివాసమున్న ఈరాల నాగయ్యకు రూ.1,00,188లు సిఎం సహాయ నిధి చెక్కును ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరం గ్రామానికి చెందిన బి.స్వర్ణలతకు రూ.1,20,583లు చెక్కును శుక్రవారం ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని తెలిపారు. సిఎం సహాయ నిధి కోసం ప్రత్యేకంగా బాధితుల నుంచి పత్రాలు తీసుకొని వారికి సీఎం సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో పేదరికం లేని సమాజం నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, వరలక్ష్మి

గ్రామ చిత్రపటాన్ని పరిశీలిస్తున్న డిపిఒ బాలక్రిష్ణారెడ్డి

సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఒ

ప్రజాశక్తి-పీలేరు

మండలంలోని జాండ్లగ్రామ పరిధిలో ఉన్న చీరప్పరెడ్డిగారిపల్లి, మూరేవాండ్ల పల్లెల్లో జరుగుతున్న శాశ్వత భూ హక్కు, భూరక్ష సర్వే కార్యక్రమాలను డిపిఒ బాలక్రిష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వేలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, విఆర్ఒ, సర్వేయర్ లకు తగిన సూచనలు, సలహాలు జారీ చేశారు. గ్రామస్తులను కలిసి తాగునీరు, పారిశుద్ధ్య, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బందికి స్వామిత్వ సర్వేను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల విస్తరణ అధికారి లతీఫ్ ఖాన్, జాండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ నీలిమ, పంచాయతీ కార్యదర్శులు సిగభతుల్లా, నవీన, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

పక్కా గృహాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

ప్రజాశకి-రామాపురం

జనవరి 3న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్య టనలో భాగంగా పక్కా గృహాల నిర్మాణలను చూపించేందుకు మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీలో పూర్తయిన పక్కా గృహాల సముదాయాలను శుక్రవారం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ పరిశీ లించారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులతో ఆయన మాట్లాడారు. కాలనీలో రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట హౌసింగ్ పీడీ ఇ.సాంబశివరావు, డి. సుబ్బరాయుడు, ఎఇ ఎఎన్ఎం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ నరేంద్ర పాల్గొన్నారు.

ఆశ్రమ చిన్నారులకు అన్నదానం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పిటియం మండలం,యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు మిండిగళ్ళు లక్ష్మణ్ స్నేహితుడు ఎన్ఆర్ఐ గుత్తి కిరణ్ కుమార్ కుమారుడు సాయి సాత్విక్ పుట్టినరోజుని సందర్భంగా మాలూరు సమీపంలోని ఎంఎన్‌వి ఫౌండేషన్ ఆశ్రమంలోని 80 మంది చిన్నపిల్లలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సభ్యులు అనిల్, లక్ష్మణ్ కుటుంబ సభ్యులు శ్రావణ్‌రాజు, వాణి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలికిరి

పక్కా గృహాలను వేగవంతంగా పూర్తి అయ్యేటట్లు చూడాలని ఎంపిడిఒ భాను మూర్తిరావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండల ఇంజి నీరింగ్ అసిస్టెంట్ లతో హౌసింగ్ పథకంపై నిర్వహించారు. ఆర్‌సి స్థాయి లో వున్న 36 గృహములను 2025 జన వరి 31 లోపు పూర్తిచేసి, వివిధ స్థాయిలలో వున్న 560 గృహములను 2025 మార్చి 31 లోగా పూర్తయ్యేలా లబ్దిదారులకు ఇంజినీరింగ్ సహాయకుల అవగాహన కల్పించాలని ఆదేశిం చారు. లబ్దిదారులను త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి అవగాహనకల్పించాలని బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంటి నిర్మాణానికి

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ భానుమూర్తిరావు

బిల్లులు కూడా త్వరగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమానికి హౌంగ్ ఎఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఎపిఒ సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు లేబాక విద్యార్థి

ప్రజాశక్తి-నందలూరు

మండల పరిధిలోని లేబాక జడ్‌పి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న అరిగెల భవ్య ఈనెల 21, 22వ తేదీలలో కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శివరాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ చెన్నైలో ఈనెల 28, 29, 30, 31 తేదీలలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటుందని అన్నారు. భవ్యను ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

క్రైం కార్నర్

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సిఐ చంద్రశేఖర్

కాల్పుల ఘటనలో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మండలంలోని కాటిమాయకుంట గ్రామ సమీపంలో ఉన్న దేవరగుట్ట వద్ద ఈనెల 22న జరిగిన తుపాకీ కాల్పుల ఘటన మిస్టరీ ఎట్టకేలకు వీడింది. ఈ ఘటనలో నాటు తుపాకీతో కాల్పులు జరిపిన రాయచోటి మండలం మాధవరం గ్రామానికి చెందిన రమణప్పనాయుడు అనే నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ఒక నాటు తుపాకీ, 130 గ్రాముల నల్లమందు, 129 గుండ్లను స్వాధీనం చేసుకున్నట్లు రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ హనుమంతు, రమణ అనే ఇద్దరు వ్యక్తులు ఈనెల 22న రాత్రి అడవి పందుల కోసం వలలు వేసి వెళ్లారని తెలిపారు. తిరిగి తెల్లవారుజామున 4 గంటల సమయంలో వలలో అడవి పందులు ఏమైనా పడ్డాయా అని వెతుకుతుండగా వీరిని అడవి జంతువులు, అడవి పందులు అని భావించి, అప్పటికే అడవి జంతువులు కోసం వేట చేస్తున్న రమణప్ప నాయుడు తన దగ్గర ఉన్న నాటు తుపాకితో వీరిపై కాల్పులు జరిపాడని చెప్పారు. కాల్పులు జరిపిన వెంటనే హనుమంతు, రమణ లు గట్టిగా కేకలు వేసి వారి వద్ద ఉన్న వలలను అక్కడే వదిలేసి రక్తపు గాయాలతో కాటిమయకుంట వద్ద వారు ఉన్న గుడిసెల వద్దకు వెళ్లారని చెప్పారు. ఈ ఘటనలో కడప రిమ్స్ ఆస్పత్రిలో హనుమంతు చికిత్స పొందుతూ మృతి చెందగా, రమణ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడని చెప్పారు. కాల్పుల ఘటన పై అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తుండగా నిందితుడు రమణప్ప నాయుడును రాయచోటిలో అదుపులోకి తీసుకొని అరెసట్టు చేసి అతని వద్ద నుండి నాటు తుపాకీతో పాటు మందు, గుండ్లు ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.కార్యక్రమం లో ఎస్ఐ నరసింహారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు.. తంబళ్లపల్లి మండ లం, దండువారి పల్లికి చెందిన కార్పెంటర్ వెంకటరమణ(60), మురాషా(55) ద్విచక్ర వాహనంలో గురువారం సాయంత్రం మదనపల్లెకు వెళ్లారు. కార్పెంటర్ పనికి కావాల్సిన వస్తువులు తీసుకొని తిరుగు ప్రయాణ మయ్యారు. కదిరి రోడ్డులోని సంఘం ఫంక్షన్ హాల్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వెంకటరమణ తీవ్రంగా గాయపడటంతో తిరుపతికి రిఫర్ చేశారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.